విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
7-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 126

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు

- బాల్కనీలో నిలబడి అందరికీ అభివాదం చేసిన కవిత
- కిందకు వచ్చి అందరినీ పలకరించిన వైనం
- మీరే నా బలం అంటూ కవిత భావోద్వేగం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో ఆమె అభిమానులు చేరుకున్నారు. 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చబోతున్నామని

2లో



## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

శ్వాసకోశ సంబంధ సమస్యలతో చేరిక



## కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2లో

# కెసిఆర్‌ను కాదు..రాహుల్‌ను ఉరితీయాలి

- అది గౌరవ సభ కాదు...కౌరవ సభ
- అసెంబ్లీ తీరుపై మండిపడ్డ కెటిఆర్
- కేసీఆర్ చెప్పు ధూళికి కూడాసరితూగని రేవంత్
- తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్
- సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



**సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరపున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు.**

**జనగామ ,ప్రభాత సూర్య:** ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని,

2లో

## ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

- మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి
- పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్
- కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?
- రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



## నారాయణపేట జిల్లాలో విషాద ఘటన

చిన్నారులను హత్య చేసి తానూ ఆత్మహత్య యత్నం

**నారాయణపేట,,ప్రభాత సూర్య:** నారాయణ పేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నాని కి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది. తీలేరు గ్రామానికి చెందిన శివరాం

2లో

## బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

- 95శాతం అదుపులో ఉన్నట్లు వెల్లడి
- నిరంతరం నీటిని చిమ్మే ప్రయత్నం
- అదుపులోకి రావడానికి మరో ఐదురోజులు
- ఓఎన్‌జిసి అధికారుల వెల్లడి

అంబేడ్కర్ కోనసీమ,జనవరి6(ఆర్ఎన్ఎ): ఇరుసుమండ బ్లోఔట్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు ఓఎన్‌జీసీ సిబ్బంది శాయశక్తుల కృషి చేస్తున్నారు. దీనిపై డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మోరి - 5 వెల్ ఫీల్డ్‌పై ఓఎన్‌జీసీ

## కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత



- 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై నెలకొన్న గందరగోళం
- ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో తేదీ మార్పుపై చర్చ..
- గతంలోనూ వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు.
- తుది నిర్ణయం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీదేనని వెల్లడి.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అయితే 2026లో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ మారుతుందా? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టవచ్చుని



## ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్

2లో

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది.

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన

- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**న్యూఢిల్లీ ,ప్రభాత సూర్య:** రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు.

# ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్,జనవరి6(ఆర్ఎన్ఎ):పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళ్లుండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు.

## కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు

ఆమె ప్రకటించిన వెంటనే, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నేతలు, ఉద్యమ కార్యకర్తలు భారీగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా కవిత తన ఇంటి బాల్కనీలో నిలబడి అందరికీ చేతులు జోడించి అభివాదం చేశారు. తర్వాత కిందకు వచ్చి ప్రతి ఒక్కరినీ పలకరించారు. "ఎలా ఉన్నారు? ఇంట్లో అందరూ బాగున్నారా?" అంటూ యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కాలం నుంచి తన వెన్నంటి ఉండి, ఇప్పుడు కష్టకాలంలో కూడా మద్దతుగా నిలిచిన ఉద్యమకారులను చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు. కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆమె గొంతు కంపిస్తూ "మీరు లేకపోతే నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. మీరు నా బలం" అంటూ మాట్లాడారు. ఈ సందర్భంలో అక్కడి పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమోగాయి. "జై తెలంగాణ... కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి... తెలంగాణ జాగృతి జిందాబాదు అంటూ నినాదాలు చేశారు. "ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవితకు అండగా ఉంటాం. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల కోసం పనిచేస్తాం" అని నినదించారు. మరోవైపు, రాజకీయ శక్తిగా అవతరించబోతున్నామంటూ కవిత చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయింది. కవిత రాజకీయ పార్టీని ప్రకటిస్తే... రాష్ట్ర రాజకీయ సమీకరణలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నారాయణపేట జిల్లాలో విషాద ఘటన

తన ఇద్దరు పిల్లలు రిత్విక (8), చైతన్య (5)లను కోయిల్ సాగర్ కెనాల్‌లోకి తోసివేసి హత్య చేశాడు. కెనాల్‌లో పడిన ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం శివరాం కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలో శివరాం కొన్నేళ్లుగా భార్యతో దూరంగా ఉంటూ మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సమస్యలే ఈ ఘోరానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇద్దరు చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య కాపురానికి రావడం లేదనే కోపంతో పిల్లలు రితిక (9), కుమారుడు చైతన్య (6)ను తండ్రి శివరాములు ఉరితీసి హత్య చేశాడు. అనంతరం యాపల్ చెరువులో వారి మృతదేహాలను పడేసి.. విద్యుత్ తీగలు పట్టుకుని చనిపోయేందుకు యత్నించి విఫలమయ్యాడు. ఆ తర్వాత పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివరాములును స్థానికులు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

న్యూఢిల్లీ,జనవరి6(ఆర్ఎన్ఎ):కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

## ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

**కామారెడ్డి,ప్రభాత సూర్య:** కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మధ్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు.మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

## బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

తాజాగా ప్రకటన విడుదల చేసింది. న్యూఢిల్లీకి చెందిన డైరెక్టర్ విక్రమ్ సక్సెనాతో సహా ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజ్‌మెంట్, క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ నిపుణులతో కలిసి ఈ మంటలను నియంత్రించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు వివరించింది. అధిక సామర్థ్యం ఉన్న వాటర్ పంపులను వినియోగించి.. సమీపంలోని నీటిపారుదల వనరుల నుండి తాత్కాలిక కాలువను రూపొందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపింది. అందుకోసం సమగ్ర బ్లో అవుట్ నియంత్రణ ప్రణాళికను ఖరారు చేసినట్లు పేర్కొంది. అగ్నికీలల తీవ్రతను తగ్గించేందుకు నిపుణుల బృందం పని చేస్తోందని తెలిపింది. 600 మీటర్ల వ్యాసార్ధంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి గాలి నాణ్యత, శబ్ద స్థాయిలను బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని ఓఎన్‌జీసీ వెల్లడించింది.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు.చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

## కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్‌సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి,.

## కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత

కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదు బడ్జెట్‌ను వారాంతంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. 2025లో బడ్జెట్‌ను శనివారం నాడు ప్రవేశపెట్టారు. అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015 ఫిబ్రవరి 28 శనివారం, 2016 ఫిబ్రవరి 28 ఆదివారం, తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సరైన సమయంలో తుది నిర్ణయం తీసుకుంటు ందని మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**ఫిబ్రవరి 1 తేదీ ఎందుకంత ముఖ్యం?**

2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1, ప్రారంభమైన తర్వాత కూడా కొన్ని నెలల పాటు బడ్జెట్ ఆమోదం పొందక పోయేది. ఈ సమయంలో ప్రభుత్వ ఖర్చుల కోసం పార్లమెంట్ ꞉ఓట్ ఆన్ అకౌంట్꞉ ను ఆమోదించాల్సి వచ్చేది. ఈ జాప్యాన్ని నివారించడానికి 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1.

# కెసిఆర్‌ను కాదు..రాహుల్‌ను ఉరితీయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్ధాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ఫైర్ అయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# మోడీ ప్రభుత్వం తీసుకొచ్చి జి రామ్ జి చట్టాలు , నాలుగు లేబర్ కోడ్లను , విత్తన చట్టాన్ని, విద్యుత్తు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**కేంద్రం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభను జయప్రదం చేయండి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**




**మోత్కూరు జనవరి 06(ప్రభాత సూర్య):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కొడ్లను, జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్తు సవరణ చట్టం, విత్తన బిల్లును వెంటనే విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల19న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభలో కార్మికులు, ఘర్షకులు, వ్యవసాయ కూలీ, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూరు పట్టణంలోని యూటిఎఫ్ కార్యాలయంలో లేబర్ కోడ్లను, జి రామ్ జి చట్టం, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన c రౌండ్ టేబుల్ సమావేశం:: జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. వామపక్షల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టము వచ్చిందని. ఈ చట్టం వల్ల గ్రామీణ పేదలు ఆర్థికంగా తమ కుటుంబ పోషణకు ఉపాధి దొరికిందని అన్నారు. ఈ చట్టం ద్వారా కరువుల్లో, కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఎంతో ఊరట కలిగిందని అన్నారు. ఇలాంటి చట్టాన్ని బిజెపి ప్రభుత్వము ఎత్తివేయాలని కుట్రబుద్ధితో జి రామ్ జి చట్టం తెచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షమం కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి సంక్షమాన్ని రద్దుచేసి బడ పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్లకు అనుకూలంగా విత్తన బిల్లును, విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందని దీని ద్వారా రైతాంగము, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో ఉన్న సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి మోడీ ప్రభుత్వ విదానంగా మారిందని విమర్శించారు. ఈ విధానాలను తిప్పి కొట్టడానికి జిల్లా కేంద్రంలో 19న నిర్వహిస్తున్న నిరసన సభా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్స్, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్నేని స్వామి రాయుడు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పానుగుల రమేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డి. సత్యనారాయణ, వి.ఆర్.పి జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య తోపాటు ప్రజాసంఘాల నాయకులు తరిమల నరసయ్య , ఉయ్యాల అంజయ్య, యం.డి గాలిబ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రజక వృత్తిదారులను కార్మికులుగా గుర్తించాలన్న గోపి రజక

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- బడ్జెట్ కేటాయించి సంక్షమ పథకాలు అమలు చేయాలి
- 102 జీవోను అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలి



**మహబూబ్నగర్, జనవరి 06(ప్రభాత సూర్య):** నీళ్ళు నిధులు నియామకల కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రజకుల జీవితాల్లో ఏమి మార్పు లేదని ఆనాటి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని కలిసి 12 గం.లు పనిచేసే మమ్మల్ని కార్మికులుగా గుర్తించాలని సమగ్రమైన సమాచారాన్ని అందజేశాం. ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోబీ కాంట్రాక్టు సంబంధించిన 102 జీవోను అమలు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో ఈనాటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రజకుల సంక్షమం కోసం మాట్లాడారు కాబట్టి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరారు. వృత్తిదారులకు పింఛన్లు, హెల్త్ కార్డులు, జీవిత భీమా సౌకర్యం , డబుల్ బెడ్రూంలో అవకాశాలు , విద్యుత్ అఘాయిత్యాలకు ఇస్త్రీ షాపులు దగ్ధమైతే నష్టపరిహారం , ప్రతిఒక్కరికీ తెల్ల రేషన్ కార్డులు , వృత్తిదారుల పిల్లలకు కార్పోరేట్ చదువులు , అధునాతన సాంకేతికతతో దోబీఘాట్ ఏర్పాటు చేసి ప్రజాసంక్షమ ప్రభుత్వం అని చాటిచెప్పే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు.

# మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రామన్నపేట, జనవరి 06(ప్రభాత సూర్య):** రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ మెగా క్రీడోత్సవం ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం సన్నాహక మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య హాజరై వారు మాట్లాడుతూ మెగా క్రీడోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేటలో వివిధ గ్రామాల యువతని కోరడం జరిగింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ క్రీడాకారులని ప్రోత్సహిస్తూ మండల స్థాయి నియోజకవర్గస్థాయి పార్లమెంట్ స్థాయిలో కబడ్డీ క్రికెట్ వాలీబాల్ కోకో లాంటి ఆటలు పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న అన్ని గ్రామాల యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ,బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, కార్యదర్శులు బందెల సంజీవ, రేపాక లింగస్వామి,బిజెపి నాయకులు రాపోలు రమేష్, సింగు శంకర్ రెడ్డి, బొడ్డు పెల్లి సైదులు,మేడి పరశురాం, ఐలాపురం అశోక్,గురజాల నవీన్ రెడ్డి, గురజాల నిరంజన్ రెడ్డి,దాకోజీ నాగరాజు, కంచి రమేష్,ఎర్రబోయిన వెంకన్న, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

**పాఠశాల గ్రంథాలయానికి కథల పుస్తకాలు అందజేసిన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**



**చౌటుప్పల్.జనవరి 6. ప్రభాత సూర్య :** విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకుంటే ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రచయిత,ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని లింగోజీగూడెం గ్రామ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి మంగళవారం ప్రముఖ రచయిత,ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాఠశాలను సందర్శించి తాను రాసిన బంతిపూలు,బహుమతి, మొలకలు,మాలిమివంటి పిల్లల కథల పుస్తకాలతో పాటు ఊగుతున్న ఉయ్యాల,బాల గేయాల పుస్తకాలను ఉచితంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ... పాఠశాల గ్రంథలయానికి పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథలయంలోని పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులలో పఠనాశక్తి పెరగడమే కాకుండా లోకజ్ఞానం వస్తుందని అన్నారు. అనంతరం పుస్తకదాత, రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించడం వల్ల ఆలోచనా శక్తి పెరగడమే కాకుండా,నైతిక విలువలు, సమయస్ఫూర్తి, సృజనాత్మకమైన భావాలు ఏర్పడగలవని తెలిపారు. పుస్తక పఠనంతో పిల్లలలో మానసిక వికాసం కలుగుతుందని అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ,_.ఆర్.మాధవరెడ్డి,పి.రమేష్ రెడ్డి,పి.దేవేందర్,బిందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వాకిటి నరసింహారెడ్డిని సన్మానించిన గట్టు మొగులయ్య

**చౌటుప్పల్,జనవరి 06, ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన వాకిటి నరసింహారెడ్డిని మంగళవారం వారి స్వగృహంలో న్యాయవాది గట్టుమొగలయ్య ముదిరాజ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది గట్టు మొగులయ్య మాట్లాడుతూ..వాకిటి నరసింహారెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో చిలువేరు వెంకటేష్,గంగనమోని కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి సంసద్ క్రీడామహోత్సవం

**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి6:** గట్టుపల్.ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025-26 భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం.యువతీ యువకుల క్రీడల పాల్గొనటం వలన ఆరోగ్యం, శారీరక శ్రమ వలన మానస ఒత్తిడి తగ్గి మంచి ఆలోచన జీవనం సాగిస్తుంది.గ్రామ స్థాయిలో ఉన్న యువకుల్లో క్రీడాసూర్తి నింపి అంతర్జాతీయ స్థాయిలో మన దేశం వెళ్లేవిధంగా తీర్చిదిద్దే విధంగా తయారు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనకు అనుగుణంగా పని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల అధ్యక్షులు రావుల యల్లప్ప కోరడం జరిగినది.ఈ సమావేశానికి గట్టుప్పల.మండల.నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగినది.



# పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలి

**బిజెపి ఆధ్వర్యంలో ధర్నా .. కమిషనర్ కి వినతి**



**ఆలేరు, జనవరి 06(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు మీద మున్సిపల్ ఆఫీస ముందు ధర్నా చేయడం జరిగింది. కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.జూనియర్ కళాశాల ప్రక్కన స్మశాన వాటిక లో చాలా సమస్యలు నసిరికం పనుల, పూర్తిస్థాయిలో ఇంకా జరగవలసిన పనులు చాలా ఉన్నాయి, విద్యుత్ పునరుత్చాలని , వెంటనే అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిగా ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్ ని కోరడం జరిగింది, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మొదలైన స్మశాన వాటికలు పనులు కాంట్రాక్టుల పెండింగ్ పనులు నిర్లక్షణం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరులో సమస్యలను తక్షణమే స్పందించి పనులు జరిపించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, కౌన్సిల్ మెంబర్ వద్దెమాను నరేందర్, మాజీ అధికార ప్రతినిధి తునికి దశరథ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జంపాల శ్రీను కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందేల సుభాష్,పట్టణ ప్రధాన కార్యదర్శి, ఎలగల వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుక్కరాజు, సీనియర్ నాయకులు తోట మల్లయ్య , పసుపునూరి వీరేశం, పంపరి లక్ష్మనారాయణ, మైదం ఆంజనేయులు, ఎలగందుల సురేష్, పస్తమాంజనేయులు, పత్తి రాములు, శక్తి కేంద్రం ఇన్చార్జి ఏఎన్ఆర్ గార్డెన్ నర్సి రెడ్డి, కళ్లెం రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, ఓ బిసి టౌన్ అధ్యక్షుడు, ఎగిడి సంపత్, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, బీజన కొమురయ్య, కటకం వెంకటేష్, జూకంటి సంపత్, ఏబీవీపీ నాయకులు ఆనంద్, శివ, తదితరులు పాల్గొన్నారు,

# భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



మియాపూర్ ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని వివేకానంద సేవా సంఘం వారు నిర్వహిస్తున్న ఓం సాయి వృద్ధాశ్రమం లో ని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి, అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్ళు ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము, శేఖర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాస్ టాలెంట్‌తో ఫియెస్టా విద్యార్థుల ప్రతిభలకు వేదిక

## ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల విజయలక్ష్మ




**భువనగిరి,జనవరి 06(ప్రభాత సూర్య):** నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా ːజాస్ టాలెంట్‌తో ఫియెస్టా ఈనెల 8 9 తేదీలలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (బచ్పన్, అకడమిక్ హైట్స్, హ్యాపీ మెడోస్ స్కూల్స్) చైర్పర్సన్ తీగల విజయలక్ష్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మేనేజ్‌మెంట్ రూపొందించిందని, పిల్లల ప్రతిభలు, ప్రయత్నాలు, విద్యా దృష్టిని సమాజానికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాధికారి, గ్రంథల చైర్మన్, ప్రముఖులు, విద్యావేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : హఫీజ్పేట్ డివిజన్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలతో నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ వినాయక నగర్ లో ప్రారంభోత్సవానికి వై రవీంద్ర కుమార్ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ ప్రసాద్ , లీల ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో వైభవంగా తాళిం మస్తాన్ మౌలా ముష్కిల్ కుషా దర్గా ఉర్సు







**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరం లో తాళిం మస్తాన్ మౌలా ముష్కిల్ కుషా దర్గా ఉర్సు మహోత్సవ కార్యక్రమం జనవరి 4 న గంధము 5 న ఉర్సు పండగ ఘనంగా జరిగింది.హవేలీ రెస్టారెంట్ పక్కన దర్గా ప్రాంగణంలో ఈ యొక్క ఉత్సవాలు నిర్వహించారు.ముజావర్ షేక్ అక్బర్ వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క పండగ ప్రతి సంవత్సరం ఊరేగింపుతో భాజా భజంత్రీలతో గుర్రపు సవారితో 20 సంవత్సరాలు నుండి ఈ యొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా తమకు తోచిన సహాయం ముజావర్ కి అందిస్తూ ఉన్నారు.ముజావర్ అక్బర్ స్వంత ఖర్చులు భరిస్తూ ఈ యొక్క కార్యక్రమం భారీ ఎత్తున చేస్తున్నారు.ఈ సందర్భంగా 2000 మందికి అన్న దానం చేశారు. ఖమ్మం జిల్లా లో పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి చేరుకొని తమ యొక్క మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రతి శుక్రవారం కూడా ఇక్కడికి కందుర్లు చేసుకోవడానికి చుట్టుపక్క జిల్లాల నుంచి భక్తులు వస్తున్నా రు.ఈ యొక్క ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ముజావర్ తరపున పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు.

# శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పెండింగ్ లపై జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి మెమొరాండం అందజేత





**సంస్థాన్ నారాయణపురం, జనవరి 06(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుడిమల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, అలాగే గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ గ్రామ సర్పంచ్ జిల్లా కలెక్టర్ కి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆదర్శ పాఠశాలగా ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. ఆదర్శ పాఠశాలగా ఎంపికైనప్పటికీ భవనం శిథిలావస్థలో ఉండటం దురదృష్టకరమని, తక్షణమే నూతన భవనం లేదా మరమ్మతులు చేపట్టాలని అలాగే చదువు బోధించడానికి ఒక ఉపాధ్యాయుడు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అలాగే ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సువర్ణ, గ్రామపంచాయతీ జిపిఓ బాలరాజు, ఉపసర్పంచ్ గాదె సైదులు, ఒకటో వార్డు సభ్యురాలు సంపంగి సత్తమ్మ, రెండో వార్డు సభ్యుడు వీరమల్ల కార్తీక్, ఐదో వార్డు సభ్యురాలు టంగుటూరి పద్మ, ఆరవ వార్డు సభ్యుడు ఉడుగు నాగరాజు, ఏడో వార్డు సభ్యుడు సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల నిర్లక్ష్యం వల్లనే ఎస్సీ ఎస్టీలపై

# దాడులు జరుగుతున్నాయి

### బక్కి వెంకటయ్య రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06:** పోలీసుల వైఫల్యంతోనే ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతున్నాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామాన్ని సందర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయలేదని దళితుడి ఇల్లు కూల్చివేత ఘటనలో బాధితుడు బేగరి రాములు కుటుంబానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ తరపున పరిహారాన్ని పంపిణీ చేశారు. సజ్జాపూర్ ఘటనలో కోహీర్ ఎస్సై నరేష్, పంచాయతీ కార్యదర్శి తీరుపై కమిషన్ చైర్మన్ తీవ్రంగా మండిపడ్డారు. బాధితుడికి అండగా ఉండాల్సిన పోలీసులు దాడి చేసిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించి బాధితులపైనే కేసులు పెట్టారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా గ్రామాన్ని సందర్శించి బాధ్యుడిపై చర్య తీసుకోవాలని ఆదేశిస్తే నిర్లక్ష్యం చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం కేసు నమోదు చేయకుండా బాధితుడి పైనే కేసు నమోదు చేసిన ఎస్ఐను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీని ఆదేశించనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతానని అన్నారు. కక్ష సాధింపు చర్యలు పక్కనపెట్టి బాధితుడు రాములు ఇంటి నిర్మాణం పూర్తి అయ్యేలా చూస్తానని భరోసా ఇచ్చారు. పోలీసులు తీరు మార్చుకోకుంటే ఎస్సీ ఎస్టీ కమిషన్ పనితీరు ఎలా ఉంటదో ప్రత్యక్షంగా చూపుతానని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళ వారం రోజు మసీద్ బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ పలు డివిజన్ల నుండి అభిమానులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున వచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ పారిశుద్ధ్య కార్మికులకు, పేదవారికి చీరల పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.జన్మదిన వేడుకలలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, రవీందర్ రావు, బుచ్చిరెడ్డి, వసంత్ యాదవ్, నరసింహ యాదవ్, అనంతరెడ్డి, సోందాస్, రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, నర్సింగ్ యాదవ్ ,నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, ఆంజనేయులు సాగర్, దేశాల్, సీతారామరాజు, ఓబుల్ రెడ్డి, మహిళా నాయకులు పద్మ ,కవిత, విజయలక్ష్మ ,స్రవంతి సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు జరిగేలా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు

## సంస్థాన్ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 06( ప్రభాత సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా చూడాలని.. డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పని చేయాలని యాదాద్రి భువనగిరి కలెక్టర్ వి. హనుమంతరావు సూచించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి మొత్తం తిరిగి చూస్తూ గదిలో చెత్త ఉండడానికి గమనించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఓ వ్యక్తిని అందుతున్న వైద్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగళవారం ఆశా డే కావటంతో అప్పటికే ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నెలలో మండలంలో ఎన్ని డెలివరీలు జరిగాయని కలెక్టర్ అడగగా 35 డెలివరీలు జరిగాయని అందులో 9 ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగాయని సమాధానం ఇచ్చారు. 100% ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా సిబ్బంది పనిచేయాలని.. ఆ వైపుగా గ్రామంలో ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా డెలివరీలు జరిగేలా పని చేయాలని స్థానిక మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ఇద్దరూ మహిళ డాక్టర్లు ఉండటం శుభ పరిణామం అని, ప్రసవాలు పెరిగేలా పని చేయాలని వారిని ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి, తఅబశ్రీశ్రీహఅబశ్రీశ్రీశీల్దార్ పీ శ్రీనివాస్

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

## సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల బహిరంగ సభ ను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

**రాజపేట, జనవరి 06(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి సమావేశం కామ్రేడ్ ఎండి దస్తగిరి అధ్యక్ష జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై వందేలు పూర్తి చేసుకున్నదని భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజులేని పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అని కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా తదితర ప్రజాసంఘాలను నిర్మించి వెట్టి చాకిరివిముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికిరాజీ లేని పోరాటాలు నిర్వహించి న ఘనత సిపిఐ ది అని అన్నారుభూమి కొరకు గుత్తి కొరకు వెట్టిచాకరి విముక్తి కొరకు నిజాం నిరంకుశ పాలనను గద్దదించడానికి జరిగిన మహాత్ర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలు 3000 గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీని అని అన్నారు ఆనాటి తెలంగాణ పోరాటాల ఫలితంగానే పాలకులు భూసంస్కరణ చట్టం గరీబి ఆటో బ్యాంకుల జాతీయ కరణ అనేక సంస్కరణ చేయవలసి వచ్చిందని పోరాటాల ద్వారానే దేశంలో కార్మిక సంక్షమ చట్టాలను సాధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీ దే అన్నారు యూపీఏ ప్రభుత్వంలో కేంద్రంలో చారిత్రాత్మక




సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ పార్టీ కృషి చేసిందని అన్నారు కేంద్రఇందులో ఉన్న నరేంద్ర మోడీ సర్కారు 2014లో ప్రతి కుటుంబాన్ని 15 లక్షలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారులకు వచ్చిన బిజెపి ఈనాటికి కూడా అమలు చేయకపోవడం కాగా ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగా పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేస్తుందన్నారు దేశ సంపదను ఆధాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దూచిపెడుతుం దన్నారు అదే విధంగా ఆపరేషన్ కగారి పేరుతో వందలాది మంది మావోయిస్టులను చంపిన ఘనమైన చరిత్ర బిజెపి సర్కారుకు దక్కిందని దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగమిశక్తులు కోరుకుంటున్నారని ఈ నేపథ్యంలో 100 సంవత్సరాలు ముగింపు సభ ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా రాజపేట మండలం నుండి వందలాది మందిని తరలించాలని అన్నారు. ఈ సమితి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర లింగం జిల్లా సమితి సభ్యులు గాదగాని మాణిక్యం మండల సహాయ కార్యదర్శి ఇంజా హేమలత ఎండి దస్తగిరి జంగా అంజయ్య మంగ ఐలయ్య ఎడ్ల ప్రభాకర్ రాములు గుంటి యాదగిరి సిద్ధులు దొరగొల్ల సత్తయ్యరచ్చ నర్సింలు శ్రీనివాస్ గొర్రెల పోశయ్య పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిది: ఎమ్మెల్యే సునీతా లక్ష్మరెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి06:** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మరెడ్డి అన్నారు. మంగళవారం హత్నూర మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు 1,60,500 ఒక్క లక్ష అరవై వేల ఐదు వందల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునీతా లక్ష్మరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి అందించే సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు కొంత భరోసాగా నిలుస్తుందని , అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వీరేందర్,గోపాల్ రెడ్డి,వీర ప్రసాద్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ ల సన్మానకార్యక్రమం




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06 :** నర్సాపూర్ నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన ఎస్సీ,ఎస్టీ సర్పంచు ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు దళిత సంఘాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని అంబేద్కర్ దళిత సంఘాల మెదక్ జిల్లా నాయకుడు కల్లూరి సంజీవ, టిఆర్ఎస్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు పంబల్ల బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ సర్పంచులు ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ల సన్మాన సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య, డి, బి,ఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు వస్తారని సంజీవ తెలిపారు. సర్పంచులు, వార్డ్ మెంబర్లు తప్పకుండా హాజరు కాగలరని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ దళిత సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు మన్నె బిక్షపతి దళిత సంఘాల నాయకుడు ఉరట్ల శివ, తాళ్ల ఆనంద్,హైమద్ నగర్ ఉప సర్పంచ్ గోవు యాదగిరి,కాంగ్రెస్ నాయకుడు దాడిగే నరేష్,బిజెపి నాయకుడు నీరుడి మైపాల్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తురక కాష సమస్యలను శాసన మండలిలో ప్రస్థావించిన ఎమ్మెల్సీ.నెల్లికంటి సత్యం కృతజ్ఞతలతో

**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి 6:** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నే గ్రామ తురక కాషనీకి చెందిన గ్రామ ప్రజలు తురక కాష వాళ్ళు ఎదురుకుం టున్న సమస్యలను శాసన మండలిలో ప్రస్థావించిన గౌ,, ఎమ్మెల్సీ.సత్యం కి.రెండువ వార్డ్ మెంబర్ షేక్ కరీం ఆధ్వర్యంలో వెల్మకన్నే గ్రామ తురక కాష ప్రజలు ఘనంగా పాలాభిషేశం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో గట్టుపల్ మండలం.సిపిఐ పార్టీ కార్యదర్శి.భీమనపల్లి రమేష్ సిపిఐ పార్టీ సీనియర్. నాయకులు కంపె దుర్గయ్య దెందే నర్సింహా షేక్ బషీర్ తదితరులు పాల్గొన్నారు

## సమతా సైనిక దళ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06:** మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1927 లో మార్చ్ 13న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వీయ హస్తాలతో ఆవిష్కరించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కుల మత వర్గాలకు అతీతంగా యువకులు, మహిళలూ, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి వారి సమగ్ర అభివృద్ధికై పాటుపడాలన్న తపనతో ఈ సంఘం ఏర్పరచడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి 99 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత సాయమ్మొల్ల నర్సింగ్ రాజ్, పంభాల దుర్గప్రసాద్, ఎస్సీ ఎస్టీ విజలెన్స్ కమిటీ మెంబెర్స్ ఇమ్మయ్య,స్వర్ణలత,ఎర్ధనూర్ మల్లేశమ్, నాయకులు కృష్ణ,నాగేష్. వెంకటేష్.ప్రవీణ్, కృష్ణ, వీరేషం, వీరన్న చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

### అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి.

### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06:** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరంగాపరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. పదోన్నతుల్లో, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద కావలసిన నిధులకు ప్రతిపాదనలు పంపితే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ , గ్రామ పంచాయితీ భవనాలు, గోదాము, మహిళా భవనము, పాఠశాల కాంపౌండ్ నిర్మాణాలకు తక్షణమే మంజూరులు పొందాలని సూచించారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకోవలసిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు. అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 06 :** రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వ కూడదని హెచ్చరించారు. నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షించుకుని, ఎన్నికల నియమ నిబంధనలను క్షణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పదవిని కాపాడుకునేందుకు డిల్లీకి కప్పం

**దోచుకోవడంలో ఎవరికివారే సిద్ధహస్తులు**

**కేసీఆర్ దొరను మించిన నిజాం రాజులా మారిన రేవంత్ రెడ్డి**

**కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారు**

**రేవంత్ రెడ్డి నీ వైఖరి అంతా సీల్డ్ కవర్ లో డిల్లీ అధిష్టానానికి చేరింది**

**ఇకనైనా ఉద్యమకారుల కుటుంబాలకు ఒక ప్రకట చెయ్**

**నీ భరతం పట్టేందుకే పొలిటిక జేఏసీ**

**తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ నరాల సత్యనారాయణ సెక్రటరీ జనరల్ బత్తుల సోమయ్య**

**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్ నరాల సత్యనారాయణ జేఏసీ యాక్షన్ ప్లాన్ గురించి మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలి దానికి నిధులు కేటాయించి అమరవీరుల తల్లితండ్రులకు ఉద్యమకారులకు నెలకి రూ.25వేల పెన్షన్ 250 గజాల ఇళ్ల స్థలం హెల్త్ కార్డు రవాణా సౌకర్యం కోసం పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పొలిటికల్ జేఏసీ సెక్రటరీ జనరల్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ కేసిఆర్ దొరను మించిన దోపిడి రాజ్యం నిజాంను మించిన నైజాం.ముఖ్యమంత్రి పదవి కోసం ఢిల్లీకి కప్పం కడుతున్న రేవంత్ రెడ్డి గతంలో కంటే మరింత ఊబిలోకి తెలంగాణ రాష్ట్రం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాజకీయ రాబందుల చెరలో కొరివి మంటలతో అల్లాడుతుందనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాజకీయ స్వార్ధపరుల చేతుల్లో చిక్కి శల్యమైపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత పది ఏళ్ల కాలములో కేసిఆర్ అండ్ కంపెనీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోదింపి ప్రజా ధనం గంగపాలు చేసి తమ కుంచాలు నింపుకుందని తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు కంకణం కట్టుకుని కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కిస్తే ఈ రెండేళ్లలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానాలు తెలంగాణను మరింత అప్పుల ఒబిలోకి నెట్టి పతన వ్యవస్థకు చేర్చిందని అన్నారు. నిన్నుకూడా గద్దె దించే రోజు ఎంతో దూరంలో లేదని అర్ధమవుతుందని అన్నారు. మేధావులు, ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు భవిష్యత్తు తరాల కోసం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పదవిలోకి



రాకముందు పేజీలకు పేజీలు వాగ్దానాలు ఇచ్చి పీఠం ఎక్కగానే ప్రజల సంక్షమం ఊసే ఎత్తకుండా తన పదవిని కాపాడుకునేందుకు తెలంగాణను ఢిల్లీ పెత్తందారులకు ఆంధ్ర కాంట్రాక్టర్లకు తాకట్టు పెట్టి సూట్ వేసుకొని సూట్ కేసులు మోసే డ్యూటీ చేయటం సిగ్గు సేటు అని విమర్శించారు.పదవి రాగానే అహంకారం నెత్తికెక్కించుకొని ఇటు ప్రతిపక్షలను ప్రజా సంఘాలను విద్యార్థి కార్మిక కర్షక సంఘాలను ఉద్యమ సంఘాలను ఈసమంత కూడా లెక్కచేయకుండా ప్రవర్తించటం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనం అని అన్నారు.కేసిఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టటమే సరిపోతుందని నన్ను కోసిన పైసలు వెళ్ళవని విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ సంక్షమ పథకాలకు డబ్బులు లేవు అంటూనే ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ గా మారుస్తున్నాడని ఆరోపించారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయటానికి డబ్బులు లేవని, కొత్త పెన్షన్లకు డబ్బులు లేవని ఉద్యమకారుల అమరవీరుల కుటుంబాలకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేయటానికి డబ్బుల్లేవు రైతు సంక్షమానికి డబ్బులు లేవు కానీ మూసి ప్రక్షళనకు ఫీచర్ సిటీ నిర్మాణానికి అందాల పోటీలకు ఫుట్ బాల్ ప్లేయర్స్ కి లక్షల కోట్లు ఖర్చు పెట్టటానికి ఎక్కడి నుంచి తెస్తున్నావనీ ప్రశ్నించారు.అటు చంద్రబాబు ఇటు నరేంద్ర మోడీతో చేతులు కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రకు తెర లేపుతున్న అనటంలో సందేహం లేదనీ అన్నారు. ప్రజా సంక్షమాన్ని గాలికి వదిలేస్తూ అడిగిన వారిని లాగుల్లో తొండలు ఇడుస్తా గుడ్లు పీకేస్తా పేగులు మెడలో వేసుకుంటా తోలు తీస్తా అంటూ సీఎం పదవిని కించపరుస్తూ ప్రతిపక్షలను బెదిరిస్తున్నావనీ అన్నారు. ఉద్యమకారుల ఉద్యమాన్ని పక్క దారి పట్టించటం కోసం ఆంధ్ర వాళ్ళ విగ్రహాలు పెట్టటానికి ఉద్యమకారుల్ని అరెస్టు చేసి తెలంగాణ ప్రజల మనోభావాలను ఇబ్బంటిస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా వచ్చిన మీనాక్ష నటరాజన్ కు నీ కుట్ర బుద్ధిని నీ చీకటి ఒప్పందాల గురించి ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజానికి నువ్వు చేస్తున్న ద్రోహం గురించి వివరంగా తెలియచేయటం జరిగిందని ఆమె ఢిల్లీకి పూసకొచ్చినట్టుగా మీ ఐ కమాండ్ కి తెలియచేయటం జరుగుతుందనీ అన్నారు. ఇకనైనా ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాల భద్రత కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నియంతల పాలన కారణంగా ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలు కలిసి పొలిటికల్ జేఏసీ గా ఏర్పడే పరిస్థితి వచ్చిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు తోడేటి శంకర్ గౌడ్ అనంతుల మధు కాయితి జానకి రెడ్డి ఎస్.రషీద్, మంజుష పాలకుర్తి కృష్ణ, తునికిపాటి చారి అంగిడి బిక్షం కుక్క సత్యం అంబాల రామారావు ఉల్లోజు వెంకన్న జంపాని అంజయ్య కూరపాటి కృష్ణమూర్తి బిక్షమాచారి బోయినపల్లి రామనాథం ఎస్. అఫ్జల్, మీగడ రామారావు గుమ్మ సీతమ్మ, జయమ్మ, వడిత్యా రాజేష్ నాయక్ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు తోడేటి శంకర్ గౌడ్ ఆనంతుల మధు జానకి రెడ్డి ఎల్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం భద్రాద్రి జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల చైతన్య సదస్సు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** అర్చక చైతన్య యాత్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం వారి ఆధ్వర్యంలో వారి న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కోరుతూ రాష్ట్రము మొత్తం చైతన్య యాత్ర నిర్వహించి ముగింపు సభ కు ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నాగళ్ళ దీపక్ చౌదరి ని ఆహ్వానించినారు సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సందర్భంగాఈ కార్యక్రమ నిర్వహకులు మునిగిలేటి రమేష్ శర్మ అధ్యక్షులు మరిగంటి భార్గవాచార్యులు ప్రధాన కార్యదర్శి అనువాద్యుల ప్రసాద్ శర్మ బ్రహ్మశ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ప్రధాన డిమాండ్స్ ను నెరవేర్చాలని ప్రజాప్రతినిధులను కోరారు. అనంతరం అర్చక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అతిధులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు ముద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు మధిర మార్కెట్ చైర్మన్ నరసింహారావు అర్చకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీలతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06 :** రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు.ఎన్నికల సంఘం గైడ్లైన్స్ మేరకు జిల్లాలోని 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు సంబంధించి ముసాయిదా ఓటర్ జాబితాను (డ్రాఫ్ట్ రోల్స్) ఈ నెల 1వ తేదీన విడుదల చేసామని తెలిపారు. అట్టి జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు తమ పేర్లు చిరునామాలు తదితర వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు , ్లయిమ్స్ ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీలోపు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించాలని



సూచించడం జరిగిందన్నారు. ఓటర్ల తుది జాబితా ఈనెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఓటర్ జాబితాలను తుది జాబితా ప్రచురణకు ముందే పరిశీలించుకోవాలని సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సందేహాలను వ్యక్తం చేయగా, వాటిని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జగన్, ఉమారాణి, డేవిడ్, జయరాజ్, షేక్ తహర్ పాషా, బందన్న గౌడ్, మహబూబ్ ఖాన్, శ్రీనివాస్, నజీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ కళాశాలలు, పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.
- మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి.
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య
- రంజోల్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06:** రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అన్ని విధాలా మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అన్నారు.మంగళవారం సంగారెడ్డి జిల్లా రంజోల్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వసతి, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కమిషన్ చైర్మన్ సూచించారు. విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి భోజనం నాణ్యంగా ఉందని ప్రశంసించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా,విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోషకాహారం



ఆరోగ్యానికి ఎంతో అవసరమని, విద్యార్థులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని వివరించారు. అలాగే విద్యార్థులందరూ చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టి, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే ఉన్నత లక్ష్యలను సాధించవచ్చని సూచించారు. విద్యాలయ ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల సంక్షమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జహీరాబాద్ శాసన సభ్యుడు మాణిక్ రావు,ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్, సోషల్ వెల్ఫేర్ డీడీ అఖిలేష్ రెడ్డి, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదవండి ఉన్నత శిఖరాలను అధిరోహించండి.:జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 06:** విద్యార్థులు లక్ష్యంతో, ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అన్నారు.మంగళవారం జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. సిలబస్ పూర్తి అయిందా, ప్రాక్టికల్స్ ఎప్పుడు ప్రారంభమవుతున్నాయి, హాల్ టైట్లు వచ్చాయా, పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకున్నారా అంటూ ఆరా తీశారు.ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు ఎంతమంది సిద్ధమవుతున్నారో, ఏ పరీక్షలు రాయాలను కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే సరైన ప్రణాళికతో చదువును ప్రారంభించాలని ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సూచించారు.మీ్ రియర్ మొత్తం ఇంటర్ చదువు తోనే నిర్ణయమవుతుంది. క్రమశిక్షణతో, లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం మీ సొంత మవుతుందని కలెక్టర్ విద్యార్థులకు హితవు చేశారు. అనంతరం కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పలు తరగతులను కలియతిరిగి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పురోగతి, ప్రతిరోజూ జరుగుతున్న ప్రత్యేక తరగతులు, బోధిస్తున్న సబ్జెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతపై అడగగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు.పదో తరగతి విద్యార్థులు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా లక్ష్యంతో చదవాలని కలెక్టర్ సూచించారు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, కస్తూర్బా బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## మేడారం మహాజాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారిక ఆహ్వానం

హైదరాబాద్: ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన అతిపెద్ద ఆదివాసీ-గిరిజన ఆధ్యాత్మిక వేడుక మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారికంగా ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడారం ఆలయ పూజారులతో కలిసి అసెంబ్లీ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి కలసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

## రాజన్న ఆలయ మాజీ ప్రధానర్చకులు మృతి

### తీవ్ర సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

**వేములవాడ,జనవరి6:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమాశంకర్ మృతి చెందారు. ఆయన మరణంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సంతాపం తెలియజేశారు. రాజన్న ఆలయానికి భీమాశంకర్ చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. గతంలో తాను వేములవాడ రాజన్న ఆలయాన్ని సందర్శించినప్పుడు దగ్గరుండి పూజ కార్యక్రమాలు నిర్వహించారని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రాజన్న భక్తులకు, వేములవాడ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. భీమాశంకర్ గారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

### భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి

**నిర్మల్,జనవరి6:** కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## టిక్కెట్ల కోసం నా వద్దకు ఎవరూ రావొద్దు: జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

### సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చిన జగ్గారెడ్డి

### మున్సిపల్ ఎన్నికల ప్రచారాని తనను పిలవొద్దన్న జగ్గారెడ్డి

### అధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని సూచన



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావొద్దని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవొద్దని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే కానున్న నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని సూచించారు. జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. ఆమె గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. తన జీవితంలో తాను పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకుని తాను ఎప్పుడూ రాజకీయం చేయలేదని అన్నారు. అధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని అన్నారు. ఈ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం గాంధీ భవన్‌కు వెళ్లి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఇబ్బంది పెట్టవద్దని అన్నారు.

# దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

నవ భారతాన్ని నిర్మించే శిల్పులు శిశుమందిర్ గురువులు

నేను ఇదే స్కూల్లో రేకుల షెడ్డు కింద చదువుకున్నా.

సంస్కారం సైన్స్ స్పోర్ట్స్ శిశుమందిర్

సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి శిశు మందిర్ లోనే నేర్చుకున్నా

నా పార్లమెంట్ పరిధిలోని శిశు మందిర్ లకు పక్కా భవనాలు నిర్మిస్తా.

శిశు మందిర్ లోని 9, 10వ తరగతి విద్యార్థులందరికీ సైకిళ్లు ఇస్తున్నా

ల్యాప్ టాప్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు క్రుషి చేస్తా.

శిశు మందిర్ లో చదువుకోవడం నా అద్రుష్టం చదువుకోలేక పోవడం నా పిల్లల దురద్రుష్టం

పాలకుల నిర్లక్ష్యంవల్ల పాఠశాలల్లో విద్యా వ్యవస్థ నిర్వీర్యమవుతోంది.

కనీస సౌకర్యాల్లేక అల్లాడుతున్నాయి



కరీంనగర్: విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఊసే లేదు, యువతకు స్కూటీ హామీ జాడే లేదు,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ వారీగా డబ్బులిస్తామని ఆశ చూపారు సర్కార్ హామీలు, నిధులపై ఆధారపడకుండా పిల్లల భవిష్యత్తుకు పాటుపడుతున్న సంస్థ శిశు మందిర్. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు:కరీంనగర్ సరస్వతి శిశు మందిర్ లో క్రీడా జ్యోతిని వెలిగించి ఖేల్ ఖుద్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బండి సంజయ్. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడిన కేంద్ర మంత్రి.

దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నవ భారతాన్ని నిర్మాణానికి క్రుషి చేసే శిల్పులు శిశుమందిర్ గురువులని కొనియాడారు. ఇంత గొప్ప స్కూల్ లో చదువుకోవడం గర్వంగా ఉందన్నారు. సంస్కారం, క్రమశిక్షణ, దేశభక్తి, ధర్మం వంటి అంశాలు శిశు మందిర్ లోనే నేర్చుకున్నానని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల లన్నింటికీ పక్కా భవనాలు నిర్మించడంతోపాటు ల్యాప్ టాప్ సహా ఇతర సౌకర్యాలన్నీ కల్పించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల ఖేల్ ఖుద్, ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. అఖండ జ్యోతి వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. పిల్లలతో కలిసి వాలీబాల్ ఆడారు. టీచర్లతో కలిసి ఫోటోలు దిగారు. అంతకుముందు పిల్లలను ఉద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడారు. ఏమన్నారంటే: సరస్వతి శిశు మందిర్ మీ స్కూలా? నా స్కూలా,ఇది మన స్కూల్. ఈ శిశు మందిర్ లో చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పుతారు. శిశు మందిర్ అంటే ఒక బిల్డింగ్ గురించి కాదు,హంగు అర్భాటం కాదు దేశ భవిష్యత్తును మౌనంగా నిర్మిస్తున్న కర్మాగారం. మానవీయ విలువలను పెంపొదిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇందులో చదువుకోవడం మన అద్రుష్టం శిశుమందిర్ లో చదువుకున్న ఎంతో మంది అధికారులు అయ్యారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు అయ్యారు. రాజకీయ నేతలయ్యారు. శిశు మందిర్ లో చదువుకోవడంవల్లే నేను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నా. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేసేలా క్రుషి చేయాలని కోరుతున్నా. కార్పొరేట్ విద్యా సంస్థలు వచ్చాక డబ్బు సంపాదనలో పడి విద్య అనే పదాన్ని పూర్తిగా మార్చేశాయి. చదువు అంటే ర్యాంకులు, మార్కులు, ప్యాకేజీలు, ఫారిన్ కోసమే అన్నట్లుగా తయారైంది. శిశు మందిర్ వ్యాపారం చేయదు. సరస్వతి శిశుమందిర్ అంటే ప్రభుత్వ పాఠశాల కాదు. ప్రైవేట్ పాఠశాల అసలే కాదు. ప్రజల మనసుల్లో నడిచే విద్యా ఉద్యమం.

# సోయా కొనుగోళ్లపై ఆందోళన




### బిఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్

### స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు

### మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్

**ఆదిలాబాద్,జనవరి6:** ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు. జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.



## ట్రేడ్ మార్కెట్ పేరుతో రూ.22 లక్షల మోసం

### 11 మందిని నమ్మించి డబ్బులు కాజేసిన కేటుగాడు

**రామకృష్ణాపూర్, జనవరి 6:** ట్రేడ్ మార్కెట్‌లో డబ్బులు జమ చేస్తే తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి 11 మందిని మోసం చేసి రూ.22 లక్షల నగదు కాజేసిన ఘటన కలకలం రేపింది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరగాడి ఏరియాకు చెందిన అంబడిపెల్లి దామోదర్ (45) s/o రాజయ్య తనను తాను "షేర్ మార్కెట్ బ్రోకరుగా పరిచయం చేసుకుంటూ, ఫీస్ డాటా ట్రెండింగ్ గ్రూప్‌కు సంబంధించిన డీఎస్ఆర్ గ్రూప్ ఆఫ్ ఫైనాన్స్ అనే సంస్థలో పెట్టుబడి పెడితే ప్రతినెల డ్రా ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించాడు. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా పరిధిలోని రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, మందమర్రి మండలాలకు చెందిన 11 మందిని ఆకర్షించి ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.22 లక్షలు అతనికి అప్పగించారు. డబ్బులు తీసుకున్న తర్వాత నిందితుడు డ్రా నిర్వహించకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు. తమ సొమ్ము తిరిగి ఇవ్వాలని కోరగా గత ఏడాది నవంబర్ నుంచి దామోదర్ తప్పించుకుని తిరుగుతున్నాడని బాధితులు తెలిపారు. ఇటీవల డబ్బుల కోసం నిలదీయగా మీకు డబ్బులు ఇవ్వను, ఏమి చేసుకుంటారో చేసుకోండి. అంటూ బెదిరించినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధితుల్లో ఒకరైన రాసాకొండ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై భూమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ,సులభమైన మార్గాల్లో తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించే గుర్తుతెలియని కంపెనీలు, పరిచయం లేని వ్యక్తులను ప్రజలు నమ్మవద్దని. ఎవరైనా అధిక లాభాల పేరుతో డబ్బులు వసూలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని . అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## ఎడిటోరియల్

హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించడంలో భాగంగా మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో హెూల్ సెల్ ఇండియా హైదరాబాద్ దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ఎల్ అండ్ టికి మెట్రోపై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. రూ.2,000 కోట్లు వన్-టైం చెల్లింపులను చేపట్టాలని ఎల్ అండ్ టి కంపెనీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. 2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్‌లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ

# ఇక సర్కారీ మెట్రో..

స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2ఏ, 2బి విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేటు భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టి భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని కేంద్రం సూచించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్టంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టి భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని సిఎం తెలిపారు. ఫేజ్ 1, ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు కచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సిఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందు వల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టి సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ.2,100 కోట్లు బకాయి ఉందని ఆయన గుర్తు చేశారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు

## కమలంలో లీక వీరులు ఎవరు...


“మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దనిచెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం”..అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఎం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే. ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు. దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది. బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీ.. మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు రావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు

# ఆ పదిమందిని బిఆర్ఎస్ ఆహ్వానించాలి !

**ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం అన్నది అనైతికమని అందరూ అనుకుంటున్నా..కాదని తేలిపోయింది. ఎవరు ఎటుపోయినా కిమ్మనకుండా ఉంటే మంచిది. దీనికోసం కోర్టులు, విచారణలు అవసరం లేదని తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపులు స్పష్టం చేశాయి. నిజానికి ఫిరాయింపులకు ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు.**

కాకపోతే దానికి రకరకాల పేర్లు పెట్టి పిలిచారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత టిఆర్ఎస్ అధినేతగా ఉన్న కెసిఆర్ ఆనాడు నిర్లజ్జగా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారు. అలాగే ఇద్దరు ఎమ్మెల్యేలను అకారణంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారు. జర్మనీ పౌరసత్వం ఉన్న చెన్నమనేని రమేశ్‌ను రెండు పర్యాయాలు ఎమ్మెల్యేను చేసి కథ నడిపించారు. ఇవన్నీ అనైతికమైతే... పదిమంది పార్టీ మారడం కూడా అనైతికం అవుతుంది. లేదంటే చెల్లుకు చెల్లు అని సరిపెట్టుకోవాల్సిందే. ఇక ఎలాటూ ఆ పదిమంది తాము బిఆర్ఎస్‌లోనే ఉంటున్నామని చెప్పడం ద్వారా వారికి తిరిగి గులాబీ కండువా కప్పి తెలంగాణ భవన్‌లో సన్మానించాలి. ఇవన్నీ మరచి ఇప్పుడు తమ పార్టీకి చెందిన వారు కాంగ్రెస్‌లో చేరితే గగ్గోలు పెట్టారు. సుప్రీం తీర్పు, తరవాత స్పీకర్ తీర్పు దరిమిలా సమాజంలో పెద్దగా మార్పు కనిపించదు. ఎందుకంటే నైతికతకు తావులేని చోట తీర్పులు ఇలాగే ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఇప్పుడు ఫిరాయింపులపై తేలిందంతే. ఎమ్మెల్యేలంతా తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారు. స్పీకర్ కూడా అదే చెప్పారు. కనుక ఈ పదిమంది ఎమ్మెల్యేలను స్వాగతించి, ప్రచారం చేసుకోవడం ద్వారా బిఆర్ఎస్ చతురత ప్రదర్శించాలి. ఆ పదిమందిని పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించాలి. అప్పుడు వారి రంగు తెలుస్తుంది. ఇకపోతే రాజ్యాంగానికి అన్యాయం జరిగిందంటూ. ఓట్ చోరీ అంటూ గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనుంచి ఈ రకమైన అరుపులు మానేయాలి. రాజ్యాంగం ప్రకారం ముందు వారు నడవడం నేర్చుకోవాలి. రాహుల్ పార్లమెంట్‌లో ఒకమాట బయట మరోమాట మాట్లాడడం మానాలి. నీతిమాలిన రాజకీయాలను పక్కన పెట్టాలి . హర్యానాలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీలో చేరిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపు నిరోధక చట్టాన్ని ప్రయోగించి వెంటనే వారిపై అనర్హత వేటు వేయాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఫిరాయింపు చట్ట ప్రయోగానికి సాంకేతికత కంటే నైతికతే ప్రామాణికమని ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు సూచించింది. మరోవైపు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత రాజ్యాంగ రక్షకుడిని తానే అన్నంతగా రాజ్యాంగ ప్రతిని చేతిలో పట్టుకొని రాష్ట్రాలు తిరుగుతూ ఫొటోలకు పోజులిస్తుంటారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తోందని అంటున్నారు. ఒక్క మోడీయే కాదు..దేశమంతా ఇలాగే తగులబడింది. అధికారానికి అలవాటు పడ్డ పార్టీలు ఇంతకన్నా భిన్నంగా చేయలేవు. రాజ్యాంగ రక్షణ విషయంలో దేశమంతా ఒకే విధానం ఉండాలి. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సాంకేతిక కారణాలను చూపుతూ ఫిరాయింపు ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లోనే ఉన్నారని తేల్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురు గోడ దూకినట్లు నిర్ధారించేందుకు తగినన్ని భౌతిక ఆధారాలు లేవని, సాంకేతికంగా వారు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పీకర్ పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)పై దాఖలైన పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను నిరూపించడానికి అవసరమైన ఆధారాలను సమర్పించలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇప్పుడు

బిఆర్ఎస్ కూడా నైతికత ప్రదర్శించాలి. ఈ ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పాలి. అప్పుడు వారు వస్తారా లేదా అన్నది వారి ఇష్టం లేదంటే బిఆర్ఎస్‌లోనే మరో గ్రూపుగా అయినా ఉండిపోతారు. నిజానికి గతంలో వేములవాడ ఎమ్మెల్యే విషయంలో బిఆర్ఎస్ కూడా అనైతికతకు పాల్పడింది. ఆయనకు జర్మనీ పౌరసత్వం ఉందని తెలిసినా కులగజ్జితో ఎమ్మెల్యేను చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సకల సౌఖ్యాలు అనుభవించారు. దీనిపై ఆనాడు ఫిర్యాదు వచ్చిన వెంటనే కెసిఆర్ స్పందించలేదు. ఈ వ్యవహారం కోర్టుల్లో తేలడానికి పదేళ్లు పట్టింది. అందుకే పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదులపై వాదించే అధికారం బిఆర్ఎస్ నైతికంగా కోల్పోయింది. రాజకీయాల్లో కఠిన చట్టాలను తుంగలో తొక్కుతున్నదే ప్రజాప్రతినిధులు అన్నది మరచిపోరాదు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మరి కొందరు ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపుదారులను విచారించి వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యాన్ని ఆక్షేపించారు. స్పీకర్ సాగదీత ధోరణిపై సుప్రీంకోర్టు ధర్మాసనం పలుమార్లు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఫిరాయింపుపై మూడు నెలల్లో తేల్చాలని తొలుత జూలై 31న ఆదేశించింది. అక్టోబర్ 21తో గడువు ముగిసినా తేల్చక పోవడంపై కోర్టు సీరియస్ అయ్యింది. నవంబర్ 17న మరోసారి సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ శాసనసభ స్పీకర్ కోర్టు ధికరణకు పాల్పడ్డారని సీరియస్ అయ్యింది. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని, లేదా నూతన సంవత్సర వేడుకలు ఎక్కడ జరుపుకోవాలను కుంటున్నారో నిర్ణయించుకోండి’ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నిజానికి సుప్రీం కనుక తన తీర్పును స్పీకర్ కోర్టులోకి నెట్టకుండా నేరుగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇచ్చివుంటే పరిస్థితి మరోలా ఉండేది. పక్కా అఫిడవిట్లు, ఫొటోలు, బహిరంగ ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, అనేక నెలలుగా కాంగ్రెస్ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేల భాగస్వామ్యాన్ని స్పష్టంగా నివేదించినా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా స్పీకర్ సాంకేతికంగా ఇప్పటికీ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని పేర్కొనడంపై పెద్దగా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీ ఫిరాయింపుల విషయంలో వెలువడిన నిర్ణయం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. తమకు మాత్రం వ్యతిరేకమైన సందర్భాల్లో మాత్రమే స్పందించడం కాదు...ఎప్పుడూ ఒకేలా ఉండాలి. దీనికి భిన్నంగా ఏదో జరుగుతుందని కూడా ఎవరూ అనుకోవద్దు. ప్రజాజీవితంలో నైతిక విలువలు పూర్తిగా లుప్తమైన స్థితిలో ఇలాంటి అనైతికత ఓడుతుందని నైతికత గెలుస్తుందనీ ఎదురుచూడటం అత్యాశే అవుతుంది.



## గన్నవరంలో వంశీకి కలిసొచ్చేనా

గన్నవరం రాజకీయాలు మళ్లీ గరం గరంగా మారనున్నాయి. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తిరిగి గన్నవరం పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. దాదాపు రెండేళ్ల పాటు గన్నవరం రాజకీయాలకు దూరంగా ఉన్న వల్లభనేని వంశీ తాజాగా ఇప్పుడు తిరిగి తన పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వల్లభనేని వంశీ తిరిగి యాక్టివ్ కావడంతో అక్కడ వైసీపీ కార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. గన్నవరం నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్ని నెలల పాటు జైల్లో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వల్లభనేని వంశీ రూపు రేఖలు కూడా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత మారిపోయాయి. ఇప్పటికీ అదే రకంగా వల్లభనేని వంశీ మెయిన్ టెయిన్ చేస్తున్నారు. గతంలో యువకుడిగా కనిపిస్తూ, జుట్టుకు రంగు వేసుకుని కనిపించే వల్లభనేని వంశీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తెల్లజుట్టు, బక్కపలచగానే ఉన్నారు. అది కేవలం సెంటిమెంట్ తోనే వంశీ జనంలోకి వెళ్లి సింపతీని పొందాలనుకుంటున్నట్లుంది. అందుకే ఆయన తన రూపు రేఖలను మార్చుకునే ప్రయత్నం చేయడం లేదు. వల్లభనేని వంశీని గతంలో , ఇప్పుడు చూసిన వారికి పాపం.. అనిపించేలా వంశీ ఉండటం ఆయనకు కలసి వచ్చే అంశమని చెబుతున్నారు. జైల్లో 140 రోజుల పాటు ఉన్న వల్లభనేని వంశీ తెల్ల జుట్టుతో పాటు అనేక ఆరోగ్య పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వచ్చే ఎన్నికల వరకూ ఇదే రకంగా మెయిన్ టెయిన్ చేసి తిరిగి గెలుపొందేలా ప్లాన్ చేసుకున్నారని తెలిసింది. వల్లభనేని వంశీ ఇటీవల వరసగా అనేక వివాహ వేడుకలకు హాజరయ్యారు. అక్కడ టీడీపీ నేతలను కూడా పలుకరించడం, ఆత్మీయంగా దగ్గరకు తీసుకోవడం చర్చనీయాంశమైంది. వివాహ వేడుకలలో మాత్రమే కాకుండా అనేక కార్యక్రమాలకు కూడా ఆయన హాజరవుతున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ విస్తృతంగా పర్యటిస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెబుతున్నారు. తాను ఎక్కడకూ వెళ్లనని, ఇక్కడే ఉండి రాజకీయాలను కొనసాగిస్తానని చెబుతున్నారు. తనపై పదకొండు కేసులు నమోదయ్యాయని, ఇంతకు మించి ఏం చేస్తారన్న ధీమా వల్లభనేని వంశీలో స్పష్టంగా కనిపిస్తుంది.

ఏడుకొండల వాడు, వడ్డీకాసుల వాడు..కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధిలో..నిత్యం ఏదో ఒక ఇష్యూ సంచలనం సృష్టిస్తూనే ఉంది. ఇప్పటికే కల్తీ నెయ్యి, పరకామణి చోరీ ఎపిసోడ్ కొండంత వివాదంగా ఉండగా..ఈ మధ్యే పట్టు శాలువాల స్కామ్ అంటూ దుమారం లేచింది. ఈ ఇష్యూ అలా చల్లారిందో లేదో..ఇప్పుడు ఇంకో వివాదం వెలుగులోకి వచ్చింది. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ విమాన గోపురం బంగారు తాపడం పనులపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గోవిందరాజస్వామి ఆలయంలో 50 కిలోల బంగారం మాయం చేశారన్న ప్రచారం సెన్సేషనల్ అవుతోంది. విమాన గోపురం బంగారం తాపడం పనులకు గత ప్రభుత్వం 100 కిలోల బంగారం కేటాయించగా..అందులో 50 కేజీల గోల్డ్‌ను మాయం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. 9 లేయర్లతో బంగారం తాపడం వేయాల్సి ఉండగా 2 లేయర్లే వేశారన్న టాక్ వినిపిస్తోంది. బంగారం తాపడం పనులు అసలు కాంట్రాక్టర్ కాకుండా సబ్ కాంట్రాక్టర్ నిర్వహించారన్న చర్చ జరుగుతోంది. ఆలయ గోపురంపై అప్పట్లో 30పైగా విగ్రహాలు ధ్వంసం చేసి బంగారం తాపడం పనులు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అవకతవకలపై చాలా సీక్రెట్‌గా విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్

## పరకామణి, కల్తీ నెయ్యి, పట్టు శాలువాలు

వ్యవహారంపై మరోసారి తిరుమల శ్రీవారి సెంట్రిక్‌గా తీవ్ర దుమారం నడుస్తోంది. గోవిందరాజస్వామి ఆలయ గోపుర తాపడం కోసం కేటాయించిన బంగారంలో గోల్‌మాల్ జరిగిందన్న ప్రచారం పొలిటికల్ కాంట్రవర్సీ అవుతోంది. ఇప్పటికే కల్తీ నెయ్యి ఎపిసోడ్ నేషనల్ టాపిక్ అయింది. దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి..హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసింది. ఆ తర్వాత పాత ఇష్యూ పరకామణి చోరీ కేసు కలకలం సృష్టించింది. ఫిర్యాదుదారుడు, సాక్షిగా ఉన్న ఆఫీసర్ అనుమానాస్పద మృతి చెందడంతో కూటమి వర్సెస్ వైసీపీ డైలాగ్ వార్‌కు దారితీసింది. ఇక శ్రీవారి పట్టువస్త్రాల స్కామ్ కూడా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు గోవిందరాజస్వామి ఆలయ తాపడం వ్యవహారంతో మరోసారి తిరుమల చుట్టే చర్చ జరుగుతోంది. ఏడాది కాలంలోనే నాలుగు అంశాలు శ్రీవారి భక్తుల మనసును గాయపరిచాయి. కల్తీ నెయ్యి, పరకామణి కేసులో వైసీపీ నేతలు, అప్పటి టీటీడీ ఈవోలు అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. పట్టు శాలువాల వ్యవహారంలో విజిలెన్స్ దర్యాప్తు ఉత్కంఠ రేపుతోంది. గోవిందరాజ స్వామి ఆలయ గోపురం తాపడం తయారీలో..50 కిలోల బంగారం చోరీ అయినట్లు ప్రచారం జరుగుతుండటం సంచలనం సృష్టిస్తోంది.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.